

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,5 అక్టోబర్ 2025

8 పేజీలు


## స్వయంశక్తితో ఎదిగే శ్రమ జీవులకు

# చేయూత



- ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం
- గత ప్రభుత్వంలో గాడి తప్పిన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సరిదిద్దాం
- ఆటో నడుపుతూ ఆటో డ్రైవర్ల ర్యాలీలో పాల్గొన్న ఎంపీ హరీష్
- సిబిఎన్ అంటే ఒక బ్రాండ్.. మాట ఇచ్చాం..నిలబెట్టుకున్నాం
- ఎంపీ హరీష్ మాధూర్, కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం



**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో** : స్వయం శక్తితో కష్టపడే శ్రమజీవులకు,ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మరో హామీ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత రామచంద్రపురం వెల్ల బ్రిడ్జి వద్ద ప్రారంభమైన ఆటోల ర్యాలీలో ఎంపీ హరీష్ మాధుర్, ఆర్డీవో అఖిల, కూటమిపార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,ఏఎంసీ చైర్మన్అక్కలరిశ్వంత్‌రాయ్,నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావులు ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీ హరీష్ కాఖీ చొక్కా ధరించి స్వయంగా ఆటో నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం లయన్స్‌క్లబ్ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2,లక్షల 90 వేల 243 మంది లబ్ధిదారుల ఖాతాల్లో 15 వేల చొప్పున రూ.435.36 కోట్లు జమ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్అంబేద్కర్‌కోనసీమ జిల్లాలో 7,709 లబ్ధిదారులకు రూ.11.56కోట్లు, రామచంద్రపురంనియోజవర్గంలో 1151 మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల 10వేల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 80 శాతానికి పైగా హామీలు అమలుచేసి ప్రజలమన్ననలు పొందామన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్లు పెంపు, తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత సిలిండర్లు, ఇప్పుడుఆటో డ్రైవర్లసేవలోపథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రోడ్లు దీనస్థితిలో ఉండగా ఆటో, బస్సు ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు పూర్తి చేసి హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. యువ నాయకులు, మంత్రి సుభాష్ సహకారంతో జిల్లాను మరింత ప్రగతి బాటలో నడిపిస్తాం అన్నారు. కూటమి పార్టీ

- తరువాయి 2లో..

## ప్రకృతి వ్యవసాయానికి
# అంతర్జాతీయ ప్రాధాన్యత

- బ్రెజిల్ నిపుణుల బృందం పర్యటన - కొవ్వూరు నుంచి ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో
- ప్రకృతి వ్యవసాయం, వినూత్న పద్ధతులు మరియు రైతు సాధికారతపై ప్రత్యక్ష అనుభవాలు







**కొవ్వూరు,మేజర్‌న్యూస్** : ప్రకృతి వ్యవసాయం, వినూత్న పద్ధతులు మరియు రైతు సాధికారతపై ప్రత్యక్ష అనుభవాలకోసం బ్రెజిల్,యు.ఏ.ఈ., మరియు శ్రీలంకకు చెందిన 30 మంది ప్రతిష్టాత్మక నిపుణుల బృందం ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించారు.ఈ పర్యటనను రైతుసాధికార సంస్థమరియు నౌభాగ స్వాములు సంయుక్తంగా నిర్వహించారు. నౌ సంస్థ స్థిరమైన మరియు పునరుత్పత్తి వ్యవస్థలను సాధించడానికి కంపెనీలకు మద్దతుగా పనిచేసే వ్యాపారవేత్తలమరియునిపుణులగ్లోబల్ అలయన్స్.ఈ సంస్థను జర్మనీకి చెందిన అంతర్జాతీయ వ్యాపారవేత్త వాల్టర్ లింక్‌స్థాపించగా,ఆయన ప్రస్తుతం స్థాపక సిఈవోగా కొనసాగుతున్నారు.ఆయన స్వయంగా ఈ ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పర్యటనల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు ప్రధాన బృంద సభ్యులు, బ్రెజిల్ మంత్రిత్వ శాఖకు చెందిన వివియన్,సాండ్రోకూడా పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ప్రతినిధుల బృందాన్ని రెండు గ్రూపులుగా విభజించారు.

- తరువాయి 2లో..

## క్యాబ్,ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి





**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం క్యాబ్,ఆటో డ్రైవర్లకు పెద్దపీట వేయడం జరిగిందని రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు.రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారాలోకేష్ ఉమ్మడి ప్రభుత్వ నాయకులు టెలికాస్ట్‌ద్వారా ఆటోడ్రైవర్ల సేవాపథకం ప్రారంభో త్సవం సందర్భంగా రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఆటో డ్రైవర్లసేవలో పథకం కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, రాష్ట్ర ఎస్టీ కమిటీ డైరెక్టర్ దేబోరా సునీత, రాష్ట్ర పరిశ్రమల శాఖ సంస్థ డైరెక్టర్ పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణరావు, రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ షేక్ సుభానీ, ఉమ్మడి ప్రభుత్వ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు.రంపచోడవరంమండలంలో 178 మంది ఆటోడ్రైవర్లకు, మారేడుమిల్లి మండలంలో 78 మంది ఆటో డ్రైవర్లకు, గంగవరం మండలంలో 98 మంది ఆటో డ్రైవర్లకు, అడ్డతీగల మండలంలో 146 మంది ఆటో డ్రైవర్లకు,రాజవొమ్మంగి మండలంలో 128 ఆటో డ్రైవర్లకు, వైరామవరం మండలంలో 58 మంది ఆటో డ్రైవర్లకు,దేవీపట్నం మండలంలోని 155 మంది ఆటో డ్రైవర్లకు, చింతూరు మండలంలో 213 మంది ఆటో డ్రైవర్లకు,

- తరువాయి 2లో..

# క్యాబ్,ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం పెద్దపీట

**మొదటిపేజి తరువాయి**

కూనవరం మండలంలో 109 మంది ఆటో డ్రైవర్లకు, ఎటపాక మండలంలో 67 మంది ఆటో డ్రైవర్లకు,విఆర్ పురం మండలంలో 128 మంది ఆటో డ్రైవర్లకు మొత్తం రంపచోడవరం, చింతూరు డివిజన్లో 11 మండలాల్లో 1355 మంది ఆటో డ్రైవర్లకు 2 కోట్ల3లక్షల 25 వేల రూపాయలు ఆటో డ్రైవర్ల బ్యాంకు అకౌంట్లో 15వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతి సంవత్సరంఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు బ్యాంక్ అకౌంట్‌లో జమ చేసే విధంగా మన ఉమ్మడి ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం వచ్చి 16 నెలలు అవుతుందని ఈ 16 నెలల్లో ప్రతి పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఉమ్మడి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ ద్వారా సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా మన రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చేసే విధంగా డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల పైబడి టీచర్లను నియమించడం జరిగిందని ఆమె అన్నారు. వివిధ రకాలైన పింఛన్లు ప్రతి నెల ఒకటో తారీకు నే లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో పేదవారికి ప్రతి సంవత్సరం దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అమలు జరుగుతుందని ఆమె అన్నారు. పేదవారికి నాలుగు కేజీల గ్యాస్ సిలిండర్ స్థానంలో 14 కేజీల గ్యాస్ సిలిండర్ మార్చుకునే విధంగా వెసులుబాటు కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళ ఉచితంగా బస్సు ప్రయాణం చేసే విధంగా స్త్రీ శక్తి పథకం మన ఉమ్మడి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని అదేవిధంగా ఏజెన్సీలో ఉన్న యువతులు మైదాన ప్రాంతానికి వెళ్లి పెద్ద పెద్ద చదువులు చదువుకునే విధంగా ఈ ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. మన రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలు ముందుండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆమె అన్నారు. మన రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 22 మంది మహిళా శాసనసభ్యులు ఉన్నారని ఆయా నియోజకవర్గాలలో సమస్యలు తెలియజేసే విధంగా మహిళా శాసనసభ్యులకు ఎక్కువ టైం మాట్లాడే విధంగా అవకాశం ఇస్తున్నారని ఇది మహిళలకు ఇస్తున్న కూటమి ప్రభుత్వము గౌరవమని ఆమె అన్నారు. వివిధ రకాలైన నిత్యవసర వస్తువులు, ఆటోలు, ఎలక్ట్రికల్ వస్తువులు పేదవారు విక్రయించే విధంగా సూపర్ జీఎస్టీ ద్వారా భారీగా రేట్లు తగ్గించడం జరిగిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఏటీఎం తరహాలో రేషన్ కార్డు లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్ తీసుకుని విధంగా స్మార్ట్ రేషన్ కార్డు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో క్వాలిటీ విద్యను అందించే విధంగా ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహించే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యకరంగా ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. నా సొంత ఖర్చులతో అసెంబ్లీ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో అంబేద్కర్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వరకు రోగులను తీసుకొని వెళ్లి తీసుకువచ్చే విధంగా ఆటోను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబూ రమేష్, బిజెపి నాయకులు స్వప్న కుమారి, పల్లాల కృష్ణారెడ్డి, లక్ష్మి ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసరావు యాదవ్, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు రాజేష్ కుమార్, బి.చల్లారావ్, ఎంపీడీవో వై.రాజబాబు, స్థానిక నాయకులు పి.అనంత మోహన్, మాజీ సర్పంచ్ వై నిరంజని దేవి, కనిగిరి రాంబాబు, పాము అర్జునుడు, మాగాపు బాబురావు, అడబాల బాపిరాజు, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, పి.శ్రీనివాసరావు, బుద్ధ వెంకన్న బాబు, పండ చల్లన్న దొర, జమల్ ఖాన్, బి.ఎస్. కుమార్, వెలుగు ఏపీ డి.దేగలయ్య, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.ఎన్.నాయుడు,అన్ని మండలాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, అన్ని మండలాలకు సంబంధించిన ఆటో డ్రైవర్లు, మహిళా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బుచ్చిబాబు

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో నూతన సీసీ రోడ్డుకు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి,ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఎంజీఎన్ఆర్ఈజిఎస్ పథకంలో మూడు కోట్ల యాభై ఆరు లక్షల రూపాయలతో గ్రామంలో 32సిమెంట్ కాంక్రీట్ రోడ్లనిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ ప్రాధాన్యత

**మొదటిపేజి తరువాయి**

ఈబృందాలు తూర్పు గోదావరి జిల్లాలోని ముక్కమాల మరియు కాపవరం గ్రామాలను సందర్శించి, రైతు సాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం" వినూత్న నమూనాలు మరియు సామూహిక ఆధారిత విధానాలను పరిశీలించారు.మొదటి బృందం పెరవలి మండలం,ముక్కమాల గ్రామంలో రైతులు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించింది. బృంద సభ్యులు అన్నపూర్ణ నాన్ పెస్టిసైడల్ మేనేజ్మెంట్ షాప్ వద్ద ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాల చక్రాన్ని సందర్శించారు. అనంతరం ఘన జీవామృతం, కోడిగుడ్డు- నిమ్మరసం ద్రావణం తయారీ విధానం, వినియోగం మరియు నిల్వ పద్ధతులపై అవగాహన పొందారు. అలాగే శ్రీ జి. వెంకటేశ్వర్లు నిర్వహిస్తున్న డ్రం సీడర్‌తో వరి సాగును వీక్షించి, కలుపు నియంత్రణ, కూలీ ఖర్చు తగ్గింపు మరియు సమయపాలన వంటి ప్రయోజనాలపై చర్చించారు. వేసవిలో 30 రకాల విత్తనాలతో చేసిన పీ.ఎం.డి.ఎస్ పద్ధతి ద్వారా తక్కువ నీటి వినియోగం సాధ్యమవుతుందనే విషయాన్ని తెలుసుకున్నారు. డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా ప్రకృతి ద్రావణాల సమర్థవంతమైన వినియోగం, అలాగే బ్రిక్స్ రీడింగ్ ద్వారా పంట ఆరోగ్యం కొలిచే పద్ధతులను వీక్షించారు. అనంతరం శ్రీ పి. రామకృష్ణ నిర్వహిస్తున్న పామ్ ఆయిల్, వక్క, అరటి సాగు నమూనాలను పరిశీలించి, ఉత్పత్తులకు ఉన్న మార్కెట్ డిమాండ్ గురించి తెలుసుకున్నారు.రెండవ బృందం కొవ్వూరు మండలం, కాపవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాల చక్రం మరియు వాటి అమలును పరిశీలించింది. రైతులు క్షేత్ర స్థాయిలో ఆ సూత్రాలను పాటించడం వల్ల వచ్చిన మార్పులు, ఫలితాలు గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దేశీ విత్తనాల పాత్ర, గట్టు విస్తరణ ద్వారా రైతులు పంట వైవిధ్యం పెంచి అదనపు ఆదాయం పొందుతున్న విధానం ప్రతినిధులను ఆకట్టుకుంది. డ్రోన్‌లను వినియోగించి ఎకరానికి కేవలం 12 లీటర్ల ఇన్పుట్లతో రోజుకు 30-40 ఎకరాలకు స్ప్రే చేయగల సాంకేతికతను పరిశీలించారు. రైతులు ప్రధాన పంటలతో పాటు అంతర పంటలను సమీకరించి పెట్టుబడిపై మూడు రెట్లు ఆదాయం పొందుతున్న నమూనాను వారు ప్రశంసించారు. తదుపరి శ్రీ సత్యనారాయణ నిర్వహిస్తున్న 13 ఎకరాల హార్టికల్చర్ పాలీక్రాపింగ్ క్షేత్రాన్ని ప్రతినిధులు సందర్శించారు. అక్కడ ప్రకృతి వ్యవసాయ సూత్రాలను క్రమంగా అనుసరించడం, సౌరశక్తి వినియోగం ద్వారా చీడపీడల నియంత్రణలో ఆధునిక సాంకేతికతను ప్రయోగించడం, మరియు పంట వైవిధ్యంతో సస్యశ్యామలంగా కనిపిస్తున్న పొలం అడవిని తలపిస్తోందని బృందం ప్రశంసలు తెలిపింది. సైన్స్ అండ్ అకాడమీ థీమాటిక్ లీడ్ సుధాకర్ నేతృత్వంలో ప్రతినిధులు రైతు శాస్త్రవేత్తలతో పంట ఆరోగ్యం, నేల ఆరోగ్యం, చీడపీడల నియంత్రణ, పంట వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. బ్రిక్స్ మరియు రిఫ్రాక్టోమీటర్ ద్వారా మొక్కల ఆరోగ్యం, పోషకాలను తెలుసుకునే విధానాన్ని పరిశీలించారు. తదుపరి ప్రతినిధులు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై, ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగించడంలో వారు పోషిస్తున్న కీలక పాత్రను ప్రశంసించారు. అనంతరం ధర్మవరం గ్రామంలో పి. గోపాలకృష్ణ యొక్క "ఎనీ టైమ్ మనీ" నమూనా మరియు ఆకుల వీర మణికంఠ నిర్వహిస్తున్న డ్రం సీడర్ వరి సాగును సందర్శించారు. బ్రెజిల్ ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం పునరుద్ధరణ, రైతుల సాధికారత మరియు ఆధునిక సాంకేతికతల సమన్వయంపై ప్రత్యక్ష అనుభవాలు పొందారు. ఈ నమూనాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించగలిగే మోడళ్లుగా బృందం అభినందించింది. ఈ పర్యటన విజయవంతం కావడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్, జాకీర్, స్వాతి, హుమయున్, ప్రకాష్, హేమ సుందర్, మధుమోహన్ (అగ్రికల్చర్ ఆఫీసర్), నాగ ప్రమీల రాణి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, ఉప వ్యవసాయ సంచాలకుడు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి గంగాధర్ రావు మరియు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయంశక్తితో ఎదిగే శ్రమ జీవులకు చేయుత

**మొదటిపేజి తరువాయి**



సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు పదివేలు చొప్పున మాత్రమే ఇచ్చిందని, కార్మికుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏటా రూ.15 వేలు చొప్పున ఇస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళుగా ప్రజలకు అందజేస్తూ అనతి కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజా మన్ననలు పొందిందని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత లిస్తూ కొంతమంది ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ లు చెల్లించామన్నారు. అలాగే ఆర్థిక స్తోమత లేని ఆటో డ్రైవర్ల పిల్లలను దత్తత తీసుకొని చదివించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అత్యవసరం అయితే కార్పొరేట్ వైద్యం కూడా అందించేలా కృషి చేస్తున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఎలక్ట్రానిక్ ఆటోలు కూడా సబ్సిడీపై ఇచ్చేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఏదైనా సాంకేతిక కారణాలవల్ల ఆటో డ్రైవర్లకు 15 వేలు అందకపోతే అధికారులు లోపాలను సరిచేస్తారన్నారు. కార్మికుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రామికులను విస్మరించరని అన్నారు. ఆర్డీవో అఖిల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో ఆటో డ్రైవర్ల పాత్ర గొప్పదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆటో కూడా ఒక భాగమని అన్నారు. రవాణా శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చదువుతో సంబంధం లేకుండా లైసెన్సులో పొందవచ్చని, ఆటో కార్మికులకు తమ శాఖ తరపున అండగా నిలుస్తామన్నారు. ఆటోలకు సంబంధించి బ్రేక్ కార్యకలాపాలు రామచంద్రపురం లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆటో యూనియన్ల గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు ఎంపీ హరీష్ దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. బ్రేక్ కోసం అమలాపురం వెళ్లాల్సి వస్తుందని, దానివల్ల ఆటో కార్మికులు శ్రమ, ఖర్చులు అధికమవుతున్నాయన్నారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తగ్గించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అధికారులు అవగాహన కల్పించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.వి.ఆర్.రాజు, ఎంపీడీవో రాంబాబు, తహసిల్దార్ మృత్యుంజయరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, నియోజకవర్గ ఇన్చార్జి కాకినాడ రామారావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, ఆయా మండలాల అధ్యక్షులు కొత్తపల్లి శీను బాబు, మేడిశెట్టి వెంకటరమణ, డాక్టర్ బాబు, కూటమి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఆటో యూనియన్ల సంఘ నాయకులు తదితరులు పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుంచి 15 వేలు ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, తమ సమస్యల పట్ల స్పందిస్తూ, అండగా నిలుస్తున్న మంత్రి సుభాష్‌కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,49,570/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.51,217/-లు, కేశఖండన ద్వారా రూ.7,480/-, తులాభారం ద్వారా రూ.700/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.18,660/- మొత్తం రూ.2,27,627/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 'లిదియా పూలు సలామీ అఖాతం' కథాసంపుటి ఆవిష్కరణ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** స్వీయానుభూతితో, సహానుభూతితో బడుగు భాస్కర్ జోగేష్.....రాసిన కవిత్వంలో సౌందర్యదృష్టికి ఎంత ప్రాధాన్యం ఇచ్చారో ప్రాపంచిక వాస్తవికత పట్ల ఎరుకతోనే ఉన్నారని కవి, రచయిత నామాడి శ్రీధర్ అన్నారు. కవి తన బాల్య, యౌవనకాలాల జ్ఞాపకాలతో పాటు సామాజిక ఘటనలు, రాజకీయ పరిణామాలను కవిత్వీకరించారని ఆయన ప్రశంసించారు. అమలాపురం బార్ అసోసియేషన్ భవనంలో శనివారం ఉదయం జరిగిన బడుగు భాస్కర్ జోగేష్ కవితాసంపుటి 'లిదియా పూలు సలామీ అఖాతం' ఆవిష్కరణ సభలో ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి, సభకు అధ్యక్షత వహించారు. అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది సి. హెచ్.అజయ్ కుమార్ సభలో గౌరవ అధ్యక్షులుగా పాల్గొన్నారు. కవి మాతృమూర్తి ఈశ్వరమ్మ తొలి ప్రతి స్వీకరించారు. ప్రధాన వక్త, కవి, సాహిత్య విమర్శకులు సుంకర గోపాల్ మాట్లాడుతూ 'లిదియా పూలు సలామీ అఖాతం' కవిత్వ సంపుటిలో అనుభూతి భావుకత, సామాజిక పరిణామాల చిత్రీకరణ ఉంది. జీవితం పట్ల ఒక తాత్విక తార్కిక దృక్పథం ఉంది. గాడత స్పష్టత ఉన్న అరుదైన కవి జోగేష్ అని కొనియాడారు.మరొక వక్త, కవి, రచయిత అవధానుల మణిబాబు మాట్లాడుతూ జోగేష్ ప్రతి కవితా ఆవరణలుగా విస్తరించి ఉంటుందని అన్నారు. పైకి ప్రస్ఫుటంగా కనిపించే భావం మాత్రమే కాక అంతర్లీనంగా చెప్పిన సంగతులకోసం ఏకాగ్రతతో చదవాల్సిన కవిత్వం ఇదని తెలిపారు.

తనదైన శైలి,శిల్పం, శబ్దాలతో ఎంచుకున్న అంశాన్ని అద్భుత కవితగా మలచే ఇంద్రజాలం ఈ కవిలో ఉందని ప్రశంసించారు. చదివిన తర్వాత మననం చేసుకుంటే కవితలలో సన్నివేశం పాఠకులకు దృశ్యమానం అవుతుందని వివరించారు. ప్రతి కవితలో ఆయన విస్తృత అధ్యయనం కనిపిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలు మధునాపంతుల సత్యనారాయణ మూర్తి, దాట్ల దేవదానం రాజు, కొండూరి రామరాజు, ఎమ్మెస్ సూర్యనారాయణ, మిరప మహేష్, మోకా రత్నరాజు తదితరులు ఆత్మీయవచనాలు చెప్పారు. కవి బడుగు భాస్కర్ జోగేష్ తన కవిత్వనే పథ్యాన్ని వివరించారు. ఈ సభలో నుంచే నాగ సత్యనారాయణ, మధునాపంతుల చలపతి, ముక్కామల చక్రధర్, చెల్లి రవి, గౌరవ్, ముత్యాల శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు డి.బి.లోక్, ఎండి.అజామ్, అడపా ప్రసాద్, నంబూరి మూర్తి, కుడిపూడి అశోక్, వనుము చంద్రశేఖర్, నందెపు చిన్న, నందిక శ్రీనివాస్, డి.చిరంజీవి, సుధాకర్, సాహిత్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్ను తగ్గింపు ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలి





**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం. మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయంపై జిల్లా కలెక్టర్ డా.మహేష్ కుమార్ రావిలాల శనివారం జిల్లా కలెక్టరేట్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను ప్రజలందరికీ చేరవేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ లక్ష్యసాధనలో అధికారులు, ఏజెన్సీలు, డీలర్లు, మరియు వ్యాపారులు పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరు జీఎస్టీ లబ్ధిని పొందడానికి అర్హులే. ఈ విషయంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అని కలెక్టర్ హెచ్చరించారు. జీఎస్టీ పన్ను తగ్గింపు వల్ల ప్రజలకు లభించాల్సిన ప్రయోజనాలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే, అటువంటి వారిపై స్వయంగా గ్రీవెన్స్ నందు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు సూచించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, వ్యాపారులకు, వినియోగదారులకు ఎటువంటి నష్టం కలగకుండా పూర్తి అవగాహనతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో కలెక్టరేట్‌లో ఒక ప్రత్యేక జీఎస్టీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, డీలర్లు మరియు వినియోగదారులు పాల్గొన్నారు.




# జగన్మోహిని కేశవ స్వామి సన్నిధిలో పాట్నా హైకోర్టు జడ్జి

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామివారిని శనివారం పాట్నా హైకోర్టు జడ్జ్ జి.అనుపమ చక్రవర్తి, శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి చరిత్ర గురించి వివరించి ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

# స్వామి వార్ల సన్నిధిలో అంతర్జాతీయ వాలీబాల్ ప్లేయర్





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి వారిని శనివారం అంతర్జాతీయ వాలీబాల్ బీచ్ వాలీబాల్ క్రీడాకారుడు, కస్టమ్స్ సెంటర్ టాక్స్ జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా సేవలందిస్తున్న ముదునూరి చలపతి రామ కృష్ణంరాజు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు స్వాగతం పలికారు. అర్చకులు వేదాశీర్వచనం గావించి తీర్థ ప్రసాదాలు అందించారు. వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ర్యాలీ ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన

**– ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరుగుతుందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, ఆర్టీఓ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా సామర్లకోట నుండి ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో బహిరంగ ర్యాలీ ఆటోలతో నిర్వహించి, ఈ ర్యాలీలో ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావులు పాల్గొన్న ర్యాలీ పెద్దాపురం మీదుగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వరకు కొనసాగింది. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో సుమారు 1657 మంది ఆటో రిక్షా, మాక్సి క్యాబ్, ఆటో క్యాబ్ లకు సంబంధించిన లబ్దిదారులకు రూ.2 కోట్ల 48 లక్షల 55వేలు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని, ఎమ్మెల్యే రాజప్ప తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు మరియు పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, పలువురు కూటమి నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, ఆటో డ్రైవర్లు, యూనియన్ సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం







- అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నాం
- ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- ర్యాలీలో భాగంగా స్వయంగా ఆటో నడిపి సందడి

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెంలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఏపీ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆర్డీవో పి.శ్రీకర్, ఆర్టీవో శ్రీనివాస్ కలిసి పాల్గొన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం నుండి సెయింట్ పాట్రిక్ స్కూల్ వరకు జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా ఆటో నడిపి ఆటో డ్రైవర్లను ఉత్సాహపరిచారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. భారతదేశంలోనే అధిక మొత్తంలో సామాజిక భరోసా పింఛన్లను మన ప్రభుత్వమే అందిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదు నిమిషాల్లోనే పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచిందన్నారు. అంతకుముందు మూడు నెలలు కలిపి రూ. 7 వేలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పింఛన్లతో పాటు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయని తెలిపారు.నేడు ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ పథకంలో భాగంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు చొప్పున వారి ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్ అన్నలకు రూ.436 కోట్ల లబ్ది చేకూరుతుందని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 7709 మంది డ్రైవర్లకు రూ.11,56,35,000 (అక్షరాల 11 కోట్ల 56 లక్షల 35 వేల రూపాయలు) లబ్ది కలుగుతుందన్నారు. ఒక్క మన కొత్తపేట నియోజకవర్గంలోనే 1556 మందికి అక్షరాలా 2 కోట్ల 33 లక్షల 40వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా,గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి అప్పుల్ని మూటగట్టి మన నెత్తి మీద పెట్టి పోయినా,ఏమాత్రం చెదరకుండా బెదరకుండా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతో పాటు హామీ ఇవ్వని పథకాలను సైతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఒక విజన్ ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ప్రజలు ఏ విధంగా లబ్ధి పొందుతారనేదానికి ఇది ఉదాహరణ అని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చిందని, కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందని తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టకపోయినా స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా అనేక పనులు చేపట్టామని, గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవని, రిపేర్ల ఖర్చు తడిసి మోపెడు అయ్యేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముందుగా రహదారి గుంతల సమస్య పరిష్కారానికి రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేశామన్నారు. అంతేకాకుండా పాత వాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించామని, నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించామని తెలిపారు. దీంతో ఆటోలు, క్యాబ్‌లపై పెద్ద ఎత్తున భారం తొలగిందని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న మంచి పనులను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ప్రజా ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, గుత్తుల రాంబాబు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న సన్నిధి భక్తజన పెన్నిధి





- భక్త జనంతో పులకించిన ఆలయం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం శనివారం భక్తులతో పులకించింది. శ్రీవారు దివ్య మనోహరంగా భక్తులకు దర్శనమిచ్చారు. రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనాల టిక్కెట్లు కౌంటర్ల వద్ద భక్తులు బారులు దీరారు. వేకువజామున 3 గంటలకు ప్రారంభమైన రద్దీ రాత్రి వరకు కొనసాగింది. ప్రత్యేక దర్శనాలు టిక్కెట్లు లడ్డు అమ్మకాలు తదితర వాటి ద్వారా రూ.52 లక్షలు సమకూరింది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడిపారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం తదితర పూజా కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహి ంచారు. వచ్చిన భక్తులకు ప్రసాదవితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ఆలయడిప్యూటీ కమిషనర్‌నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## అంకంపాలెం కమ్మ కళ్యాణ మండపం పనుల పరిశీలన



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని అంకంపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కమ్మ కళ్యాణ మండపం నిర్మాణ పనులను వైకాపా అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, వైకాపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ శనివారం పరిశీలించారు. అనంతరం అంకంపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గారపాటి గంగారాం చౌదరి తండ్రి గారపాటి అబ్బులు చౌదరిని పరామర్శించారు. అనంతరం అంకంపాలెం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి సమావేశం నిర్వహించారు. అలాగే కరుటూరి నరేష్ అనే కార్యకర్త దేవినేని అవినాష్‌కి ఆయన తండ్రి, మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్ నెహ్రూ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్పల శ్రీధర్, నార్కెడిమిల్లి సర్పంచ్ పాల నాగేశ్వరరావు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళవారం కలెక్టరేట్‌లో వికాస కార్యాలయం మినీ ఉద్యోగమేలా

- కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 7వ తేదీ మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు గల వికాస కార్యాలయం మినీ ఉద్యోగమేలా నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ డా.మహేష్ కుమార్ రావిరాల ఒక ప్రకటనలో తెలిపారు. ఫాక్సకన్ కంపెనీ బెంగళూరు మరియు పహార్వార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శ్రీసిటీలకు సంబంధించి ఇంటర్వ్యూలు మంగళవారం ఉదయం 10 గంటల నుండి జరుగును కావున జిల్లాలోని 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన స్త్రీ పురుష అభ్యర్థులు మీయొక్క బయోడేటాతో హాజరు కావాలని వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలు పూర్తి అయినా వెంటనే ఎంపికైనవారికి అపాయింట్మెంట్ లెటర్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## చింతూరు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కూటమి నాయకులకు పాలాభిషేకం



**చింతూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభం సందర్భంగా ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15,000లు బ్యాంక్ ఖాతాలో జమ అయిన సందర్భంగా చింతూరు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చింతూరు ప్రధాన కూడలి నందు కూటమి నాయకులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలోఆటో యూనియన్ నాయకులు కట్ట శంకర్, నాగేశ్వరరావు, మురళి, ఫాతే అహ్మద్, చంద్రం, తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్న రెడ్డి, కో-క్లస్టర్ ఇంచార్జి పొదిలి రామారావు, సీనియర్ నాయకులు ఆసిఫ్, వాస శ్రీరాంరెడ్డి, నూక చారి, సాయి బాబా, యూనిట్ ఇంచార్జ్ శీలం తమ్మయ్య, సోడి సత్యవతి, కారం అచ్చమ్మ, నాగమణి, బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, రాజు, జనసేన నాయకులు తీగల రవి, కారం దుర్గ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన బ్రెజిల్ బృందం

**- క్రిమిసంహారక మందులు వాడకుండా డ్రోన్‌ల ద్వారా ఆవు మూత్రం కషాయాలను స్ప్రే చేయటం చూసి ఆనందం**
**- పెరవలి మండలం ముక్కామల గ్రామంలో ప్రకృతి సేద్య వ్యవసాయ క్షేత్రాలు, పంటల పరిశీలన**
**- అన్నపూర్ణ బయో రిసోర్స్ సెంటర్ నిర్వాహకుడు ఎల్ 2 యూనిట్ ఇంచార్జ్ అక్కిన కాశీ విశ్వేశ్వరరావుకు అభినందన**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడానికి ప్రకృతి వ్యవసాయ మెలకువలను పరిశీలించడానికి అక్టోబర్ 4వ తేదీ శనివారం బ్రెజిల్ దేశానికి చెందిన ప్రజాప్రతినిధుల అధికారుల బృందం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామానికి విచ్చేసింది. గ్రామానికి చెందిన రైతు అక్కిన కాశీ విశ్వేశ్వర రావు కు చెందిన అన్నపూర్ణ బయో రిసోర్స్ సెంటర్ ను సందర్శించి జీవామృతం అగ్నిఅస్త్రం వంటి కషాయాలు తయారు చేయటం ప్రత్యక్షంగా గమనించారు. ప్రకృతి సేద్యాన్ని, ప్రకృతి సేద్యంలోని మెలకువలను, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వినియోగించే కషాయాలు ద్రావణాలను తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. తదుపరి గ్రామంలోని వివిధ రైతులకు చెందిన సేంద్రీయ సహజ వనరుల ద్వారా సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. క్రిమిసంహారక మందులు వాడకుండా సొంతంగా తయారు చేసిన కషాయాలను డ్రోన్ ల ద్వారా వరిచేలకు స్ప్రే చేయించడం చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డిపిఎం మహబూబ్ వలీ మాట్లాడుతూ ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని అందువల్లే ఈరోజు బ్రెజిల్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు అధికారులతో కూడిన బృందం అధ్యయనానికి వచ్చిందని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు నేర్చుకోవడంలో ఆచరించడంలో ముక్కామల గ్రామ రైతులు ముందున్నారని ఈ గ్రామానికి చెందిన యూనిట్ ఇన్చార్జిలే పెరవలి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పనిచేస్తున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణ కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామని అన్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, ప్రతి అధికారి ఒక్కో గ్రామాన్ని పర్యవేక్షిస్తూ ప్రారంభ దశలో 6 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం గ్రామంలోని రైతులందరూ ఆచరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఎంపిక చేసి, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వినియోగించే కషాయాలు / ద్రావణాలపై శిక్షణ ఇచ్చి, వారి ద్వారా రైతులకు సేంద్రియ/సహజ వనరులు అందుబాటులో ఉంచుతున్నాము అన్నారు. తద్వారా ఇరువురికి ఏక కాలంలో ప్రయోజనం చేకూరుతుందని, మహిళలు ఆర్థిక సాధికారతతో అడుగులు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డిపిఎం మహబూబ్ వలి తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి రెజ్లింగ్ క్రీడా పోటీల నందు వేట్లపాలెం హైస్కూల్ విద్యార్థులు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జిల్లా స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో కాకినాడ డి ఎస్ ఏ గ్రౌండ్స్ నిర్వహించిన జిల్లాస్థాయి రెజ్లింగ్ బాలుర, బాలికల క్రీడా పోటీల నందు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీ కొండపల్లి గంగన్న మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల వేట్లపాలెం విద్యార్థినిలు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనారు..ఏ. శ్రీధర్ 55 కేజీల విభాగం నుండి, కే గౌతమ్ 80 కేజీల విభాగం నుండి,కే. ప్రవీణ్ 52 కేజీల విభాగం నుండి,,డి హారిక శ్రీ 65 కేజీల విభాగం నుండి,,డి సింధుష 62 కేజీల విభాగం నుండి, మొత్తంగా ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనారు... ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని
పి అనురాధ విద్యా కమిటీ చైర్మన్ శివ వేట్లపాలెం ఉప సర్పంచ్ గోలి శ్రీరామ్ తెలుగుదేశం నాయకులు వేట్లపాలెం గుమ్మల్ల రామకృష్ణ మరియు కొండపల్లి కృష్ణమూర్తి మండల అధ్యక్షులు బొబ్బరాయుడు



సత్తిబాబు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. అదేవిధంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యార్లగడ్డ బంగార్రాజు మరియు ఎండి. ఇబ్రహీం కూడా వారిని అభినందించారు.

# రైతు సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు చేసే బాధ్యత అధికారులదే**
**- ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులకు, ప్రజలకు పారదర్శకంగా అమలు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి ఉపాధి హామీ పథకం, సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి పాల్గొన్నారు. గత సంవత్సర కాలంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపై కుతుకులూరు,పెదపర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శ కంగా ప్రజలకు చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఎవరికైతే ఆహారం లేక, పనులు లేక ఇబ్బందులు పడుతున్నారో వారందరికీ పని కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఎంతో కాలంగా నిర్వహిం చడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో ఎటువంటి అవకతవకలకు చోటు ఇవ్వకూడదని అన్నారు. ఇటువంటి ఆర్థిక వ్యవహారాల్లో తప్పులు జరగకుండా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యంగా మన గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మన గోదావరి జిల్లాలో ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున కాలువలు ఏదైతే పూర్తి చేయడం జరుగుతా ఉందో వాటిని ఎప్పటికప్పుడు గైడ్లెన్స్ ఇవ్వడం మార్పులు చేర్పులు జరుగుతున్నాయో గైడ్లెన్స్ పైన అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. అదేవిధంగా ఎక్కడైతే పని అవసరం ఉందో అక్కడ సాంకేతికంగా అన్ని విధాలుగా అర్హత కలిగే విధంగా దానిని తయారు చేసుకుని, ఆ విధంగానే అంచనాలను రూపొందిం చుకొని, ఆ విధంగానే పనిచేయడం, ఎక్కడా ఏ విధంగా అవినీతికి అస్కారం లేకుండా చక్కటి వ్యవస్థను డెల్టా ఆధునీకరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మొట్టమొదటిగా రైతులకు సంక్షేమం కల్పించడం కోసం, ఉపాధి హామీలను అలంబనలు చేసుకుని కార్యక్రమాలు చేపట్టడం ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో ఆ కార్యక్రమం అత్యద్భుతంగా సాగింది. దానిని సరైన విధానంలో చేసుకోవడం కూడా ఉపాధి హామీ లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో దానికి వారందరూ సహకరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ అర్ ఓ జి ఎస్, అధికారులు, అనపర్తి మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శనీశ్వర ఆలయంలో భక్తులు పూజలు

**- శని త్రయోదశి కావడంతో పోటెత్తిన భక్తులు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శని దోషాలు,ఏలినాటి శని,అష్టమ శని,అర్ధాష్టమ శనితో ఇబ్బంది పడే వారు శని త్రయోదశిన శనీశ్వరుడిని పూజిస్తే శుభ ఫలితాలు ఉంటాయని భక్తుల నమ్మకం. తెల్లవారుజాము నుండి భక్తులు తమ శనిదోష నివారణ కోసం ప్రత్యక్ష,పరోక్షంగా పూజలు చేశారు. స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సహాయక మిషనర్,కార్య నిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తైలాభిషేకముల ద్వారా రూ. 2,61,750,ఆన్లైన్ పరోక్ష పూజలు ద్వారా రూ. 2,46,400 అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 18,047 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహంపై నిప్పు అంటించిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు బలుసుల పేట అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు మరియు 13వ వార్డు సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు పేర్కొన్నారు. స్వయాన ముఖ్యమంత్రి జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత సంఘటనపై దర్యాప్తు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని బలుసులపేట అంబేద్కర్ యువజన సంఘం డిమాం డ్ చేసింది. ఈ సంఘటనకు సంబందించిన నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలుసుల పేట అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ రొట్టె అబ్బులు, కన్వీనర్ కుంచె జగన్, ట్రెజరర్ నేతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల సమీక్ష





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అటవీశాఖాధికారి ఎన్.రామచంద్రరావు శనివారం అటవీక్షేత్రాధికారి మరియు అటవీ సిబ్బందితో కలిసి పిఠాపురంలో జరుగుతున్న నగరవా టిక అభివృద్ధి పనులను సమీక్షించుటకు వెళ్లడం జరిగినది. అక్కడ పనులను సమీక్షించి అనంతరం చిల్డ్రన్స్ ప్లే ఏరియా, బటర్ ఫ్లై పార్క్, మియావాకి ప్లాన్‌టేషన్ మరియు ఇతర అబి వృద్ధి పనులకు సంబంధించి అటవీక్షేత్రాధికారి వారికి తగు సూచనలు చేసిత్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

# జిల్లాలో 7,709 మంది ఆటో, టాక్సీ, మెక్సి క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు లబ్ధి





## – కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆటో, టాక్సీ, మెక్సి క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు జిల్లాలో 7,709 మంది లబ్ధిని పొందారని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడిం చారు. శనివారం భట్నవిల్లి నందు ఆటో డ్రైవర్ల సేవలో ఆటో రిక్షా మ్యాక్స్ క్యాబ్ మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఒక్కొక్కరికి పదిహేను వేల చొప్పున ఆర్థిక సాయం నేరుగా ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. కలెక్టర్ ప్రసంగిస్తూ జిల్లాలో భాగంగా స్థానిక అమలాపురం డివిజన్లోనే 1306 మందికి ఆటో ఇతర క్యాబ్ డ్రైవర్లకు ఈ లబ్ది చేకూరిందన్నారు. జిల్లా మొత్తంగా సుమారు 7,709 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున వారి ఎకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు.స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ సంక్షేమాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నార న్నారు. ఆటోడ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కొని వారికి సహాయాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ సహకారంతో ఒకపక్క సంక్షేమాన్ని కొనసాగిస్తూ మరోపక్క జిల్లాలో రెండు బ్రిడ్జిలు నిర్మించగలిగామని, భవిష్యత్తులో కూడా మరిన్ని బ్రిడ్జిలు ఏర్పాటు చేసి అమలాపురంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకుల విజ్ఞప్తిల మేరకు ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు మరియు ఆటో కార్మికుల విజ్ఞప్తిలను దృష్టిలో ఉంచుకొని వారికి సహకరిస్తామని తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి మరియు కూటమి నేతలు ఎంతో శ్రమిస్తున్నారని, ఆ దిశగా జిల్లా వివిధ స్థాయిలలో అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు తమ తమ అభిప్రాయాలను సభాముఖంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి, జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మెట్ల రమణబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆటో డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు కృతజ్ఞతా ర్యాలీ



**సామర్లకోట,మేజర్న్యూస్ :** రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రూ.15000 అందించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఉచిత బస్సు పథకం అమలుతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకునేందుకు ఈనిర్ణయం తీసుకుంది.శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటో డ్రైవర్ల ఖాతాలో 15000 నగదు వేయనున్న నేపథ్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు.పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మ రామస్వామి బాబులు ర్యాలీని ప్రారంభించి సామర్లకోట మెయిన్ రోడ్డు మీదుగా పెద్దాపురం వరకు భారీగా తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో రాజసూరిబాబురాజు, విత్తనాల వెంకట రమణ,బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, సరోజ వాసు, అడబాల కుమార స్వామి, గుమ్మళ్ల రామకృష్ణ, చల్లా బుజ్జి, వల్లూరి దొరబాబు,కూటమి నాయకులు, సామర్లకోట పెద్దాపురం ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మేజర్న్యూస్ :** జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రారంభించారు. ముందుగా రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఆటో డ్రైవర్లతో కలిసి జ్యోతుల నవీన్ ఆటో నడుపుతూ ఆటో ర్యాలీగా మండల ఆఫీసుకి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభకు జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జ్యోతుల నవీన్ ఆటో డ్రైవర్లకు చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించారు. అని అన్నారు. తొలి ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లకు ఆర్థిక సాయం. జరిగిందని జగ్గంపేట నియోజకవర్గంలో 1688 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని ఇంకా 139 మంది అనర్హుల జాబితాలో ఉన్నారని వారికి కూడా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్పెషలాఫీసర్సత్యనారాయణకు నవీన్ తెలియజేశారు.ఆటో, క్యాబ్, ట్యాక్సీలను సొంతంగా కలిగి ఉండి.. వాటిని నడుపుకొంటూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందని నవీన్ తెలియజేశారు.

ఆటో డ్రైవర్లకు అన్ని విధాల సహాయ అందించేందుకు సహాయక కేంద్రం మండల ఆఫీసులో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఆటో డ్రైవర్లకు అన్ని విధాల సహాయం అందించేందుకు నేనెప్పుడూ ముందుంటానని తెలియజేశారు.

నియోజకవర్గం అని ఆటో డ్రైవర్ల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వ ద్వారా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# గండేపల్లిలో అమ్మవారి నిమజ్జనాలు,అన్న సమారాధనలు



**గండేపల్లి,మేజర్న్యూస్ :** విజయదశమిన పురస్కరించుకుని వివిధ దేవాలయాలలో ప్రతిష్టించినఅమ్మవారి విగ్రహాలనుశనివారం నిమజ్జనా లు నిర్వహించారు. ఈ అమ్మవారి నివర్తన వేడుకలను బాలా చెంచా పేలుళ్ల భాజా భజంత్రీలు నడుమ రామాల పురవీధులలో ఊరేగుతూ నిమగ్న కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా పలుచోట్ల దుర్గమ్మ అమ్మవారి ఆలయాల వద్దఅన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహిం చారు. మండల కేంద్రమైన గండేపల్లి చిట్టి బలిజీపేటలో ఏర్పాటుచేసిన శ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి ఊరేగింపు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. అలాగే మండల పరిధి తాళ్లూరు విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు భారీ ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలతో పాటు, అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# పండగ వాతావరణంలో ఆటో డ్రైవర్ల సేవ..





**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించగా, ఏలేశ్వరంలో స్థానికంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి సంవత్సరానికి 15,000 రూపాయలు చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు నియోజకవర్గంలో మొత్తం 1561 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 2 కోట్లు 34 లక్షలు రూపాయిలు పంపిణీ చేయబడినట్లు అధికారులు తెలిపారు. వేదికపై చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఈ కార్యక్రమా నికి మునిసిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, లోక్ సభ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీ రాజశేఖర్, డీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా టీడీపీ అధ్యక్షులు నవీన్ కుమార్, తోట నవీన్ కుమార్,కాకినాడ జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత నగర పరిధిలోని లింగవరం కాలనీ నుంచి మూడు కిలోమీటర్లపాటు ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీ నిర్వహించగా ప్రజల్లో పండగ వాతావరణం నెలకొంది. ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగూరు నారాయణ, సానా సతీష్ బాబు స్వయంగా ఆటో డ్రైవర్లతో మమేకమై స్వయంగా ఆటోలు నడిపారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి భరోసా కోసం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ కార్యక్రమాలు ప్రజల మనసులను గెలుచుకుంటున్నాయని, ఆటో డ్రైవర్ల సేవలో పథకం కూడా ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తుం దని అన్నారు.మంత్రి నారాయణ మాట్లాడుతూ, ప్రతి పేదవాడు సంతోషంగా ఉండటం కూటమి ప్రభుత్వ లక్ష్యం అని, ఈ పథకం ఆ దిశగా ఒక పెద్ద అడుగు అనిపేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఆనందంతో ఆటో డ్రైవర్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది ఆటో,క్యాబ్ డ్రైవర్లకు రూ.436 కోట్లు జమ

-తూర్పుగోదావరిలో 11,915 మంది డ్రైవర్లకు రూ.17.87 కోట్లు ఆర్థిక సహాయం

-ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా సంక్షేమం - అభివృద్ధి రెండూ కలిసి నడుస్తున్నాయి

-కంబాల చెరువు వద్ద నుంచి కళాకేంద్రం వరకు స్వయంగా ఆటో నడిపిన మంత్రి నిమ్మల

-ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, మేనిఫెస్టోలో లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం చారిత్రాత్మక నిర్ణయమని జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో ఆటో డ్రైవర్ల సేవలో – జిల్లా స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కంబాల చెరువు వద్ద సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి కళాకేంద్రం వరకు స్వయంగా ఆటో నడిపడం జరిగింది. కలెక్టర్, మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చెయ్యడం జరిగింది. రాష్ట్ర స్థాయి లో సీఎం పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఆ దిశగా వేలాదిమంది ప్రయాణికు లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం మేనిఫెస్టోలో లేనప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనతో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఆటో రిక్షా మ్యాక్సీ క్యాబ్ మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 15వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషం గా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ. 436 కోట్లు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో అనేక ఆంక్షలు పెట్టి 2,61,000 మంది ఆటో డ్రైవర్లకి 10 వేలు చొప్పున సంవత్సరానికి ?260 కోట్లు ఖర్చు చేస్తే.. ఈనాడు 2, 90,669 మంది ఆటో,క్యాబ్ డ్రైవర్లకు 15 వేల రూపాయల చొప్పున 436 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక చేత్తో పదివేల రూపాయలు ఇస్తూ మరో చేత్తో లక్షల రూపాయలు వసూలు చేసిన పరిస్థితులు ఉన్నాయి. రోడ్లంతా గుంతల మయం కారణంగా ఆ గుంతల రోడ్లలో ప్రయాణించిన ఆటోల మరమ్మత్తులకు సంవత్సరానికి 15 నుంచి 20 వేల రూపాయలు ఖర్చు అయ్యేది. ఆటోల మీద వివిధ రూపాలలో అపరాధ రుసుము వేసే పరిస్థితి ఉండేది. గ్రీన్ టాక్స్ 20 వేల రూపాయలకు పెంచి ఆటో డ్రైవర్ల మీద పెద్ద గుది బండ వేశారు. రోడ్డు టాక్స్ అని డీజిల్ పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడం ద్వారా ఆటో డ్రైవర్ల పై విపరీతమైన భారం పడే పరిస్థితిలు ఉండేవి. మద్యం బలహీనతను ఆసరాగా తీసుకొని నాసిరకమైన మద్యాన్ని అధిక ధరలకు అమ్మేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ ఆటోల మీద ఫైన్లు వేయడం లేదు,గ్రీన్‌టాక్స్‌ను మూడు వేల రూపాయలకు తగ్గించాం, డీజిల్ పెట్రోల్ ధరలను ఒక రూపాయి కూడా పెంచలేదు, మద్యం ధరలు కూడా తగ్గించి ఎవరి మీద భారం పడకుండా చర్యలు చేపడుతున్నాం.సంక్షేమాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్నాం. గతంలో పింఛను 200 రూపాయల నుంచి 2000 రూపాయలకు నారా చంద్రబాబు నాయుడు పెంచారు.2000 రూపాయల పెన్షన్ను 3 వేలకు గత ఐదు సంవత్సరాలలో పెంచితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4000 రూపాయలకు పెంచాం. దివ్యాంగ, మెడికల్ పింఛన్లను 6000 రూపాయలు, 10000 రూపాయలకు పెంచాం. భారతదేశంలో ఇంత అధిక మొత్తంలో ఏ రాష్ట్రంలో కూడా పింఛన్లు అందించడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే 4000, 6000, 10000, 15000 రూపాయల చొప్పున వివిధ పింఛన్లను అందిస్తున్నాం. ఇది ఒక కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యమైంది.

గత ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పేరుతో సుమారు 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 5 రూపాయలకే అన్నా క్యాంటీన్లో నిరుపేదలకు అన్నం పెడుతున్నాం. అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందిస్తున్న దానిలో భాగంగా మొదటి విడతగా 70000 రూపాయలు ఇప్పటికే అందించాం.

తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది అందరికీ ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం. దీపం -2 పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం.ఇలా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. అలాగే ఈరోజు తూర్పుగోదావరి జిల్లాలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా సుమారు 12000 మందికి సంవత్సరానికి 15వేల రూపాయల చొప్పున 18 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నాం. ఒకపక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తున్నాం. రాజధాని అమరావతిని నిర్మిస్తున్నాం. పోలవరం గత ప్రభుత్వంలో పూర్తిగా విస్మరిస్తే 2027 డిసెంబర్ కల్లా పోలవరాన్ని పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నాం. గతంలో ఎంతోమంది పారిశ్రామికవేత్తలు ఈ రాష్ట్రాన్ని వదిలి వెళ్ళిపోయే పరిస్థితి ఉంటే ఈ రోజున పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి సుమారు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నాం." అని అన్నారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చిన మొదటి గుర్తుకు వచ్చేది ఆటో అని అన్నారు. అలాంటి ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 11,915 మంది ఆటో రిక్షా ,మ్యాక్సీ క్యాబ్ ,మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున మొత్తంగా 17 కోట్ల 87 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుకు సహాయం అందిస్తామన్నారు. అర్హత ఉండి ఎవరికైనా లబ్ధి చేకూరకపోతే అధికారుల దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కరించి లబ్ధి చేకూరేలా చర్యలు చేపడుతామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్లిష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహాయమందిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం కూడా అభివృద్ధి అని భావించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. 3000 రూపాయలు ఉన్న పింఛలను 4000 రూపాయలకు పెంచామన్నారు. ఆటో డ్రైవర్లకు గతంలో 10000 రూపాయలు ఇస్తే ఇప్పుడు 15 వేల రూపాయలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని వాటితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

**-రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ...** "ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుంది. రాష్ట్ర ప్రజలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని అంటున్నారు. ఆటో కార్మికుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఎన్నున్నప్పటికీ ఆటో కార్మికుల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. గతంలో ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఇస్తే ఇప్పుడు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. గతంలో సంవత్సరానికి ఆటో కార్మికుల మీద 260 కోట్ల రూపాయల ఖర్చు చేస్తే ఇప్పుడు 436 కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నాం. దీన్నిబట్టి కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులపై ఉంచిన నిబద్ధతను అర్థం చేసుకోవచ్చు. గతంలో ఫైన్ లు పెనాల్టీలు వేసి ఇచ్చిన దానికంటే ఎక్కువ వసూలు చేసేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం షరతులు లేని సంక్షేమాన్ని అందిస్తుంది.%అ% అనునిత్యం కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తుంది. గతంలో 20000 గ్రీన్ టాక్స్ ఉంటే అధికారంలోకి రాగానే 3000 గ్రీన్ టాక్స్ ను తగ్గించాం. కూటమి ప్రభుత్వం పన్నులు పెంచకుండా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తుంది. రోడ్లు మరమ్మత్తులు చేస్తున్నాం,పెట్రోల్ డీజిల్ ధరలు పెరగకుండా చూస్తున్నాం. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తూ ఉన్నాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి ,దీపం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీను నిర్వహించాం. సంపద సృష్టించి ప్రజలందరికీ షరతులు లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తోంది." అని అన్నారు.

# అమృత్ స్టేషన్లు - అమృత్ సమ్వాద్ : అభివృద్ధి మార్గంలో నూతన భారత్

**– సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ ఏజీఎం సత్య ప్రకాష్**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రైల్వే మంత్రిత్వ శాఖ అమృత్ స్టేషన్లు – అమృత్ సమ్వాద్ అనేరెండు మహత్తర కార్యక్రమాలను ప్రారంభించిందని సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ ఏజీఎం సత్య ప్రకాష్ తెలిపారు. శనివారం కాకినాడ రైల్వే స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. మన దేశ రైల్వే వ్యవస్థ కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదని, ఇది కోట్లాది భారతీయుల జీవన భాగస్వామి, వారి కలలు, ఆశలు, ప్రయాణాల అనుబంధం అని, ఈ రైల్వే వ్యవస్థనే "జీవన రేఖ"గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారన్నారు.

దేశవ్యాప్తంగా 1,300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లు ఆధునిక రూపులోకి మారుతున్నాయి, ప్రపంచస్థాయి సౌకర్యాలు అందించేలా రూపుదిద్దు కుంటున్నాయన్నారు. ప్రతి స్టేషన్ తన ప్రాంతీయ ప్రత్యేకతను చాటుతూ స్థానిక సంస్కృతి–జాతీయ అభివృద్ధి కలయికకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రధానమంత్రి మోదీ ఎల్లప్పుడూ సమగ్రాభివృద్ధి మీదే దృష్టి పెట్టారని, అందుకే అమృత్ స్టేషన్లలో దివ్యాంగుల సౌకర్యాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారన్నారు.

ర్యాంపులు, టాక్టైల్ మార్గాలు, బ్రెయిల్ బోర్డులు, శిక్షణ పొందిన సిబ్బంది వంటి సౌకర్యాలతో ఇకపై ఎలాంటి అవరోధాలు లేకుండా ప్రతి పౌరుడు




గౌరవంగా ప్రయాణించే అవకాశం లభిస్తుందన్నారు.విజయవాడ డివిజనల్ రైల్వే బోర్డు కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరావు మాట్లాడుతూ కాకినాడ నుండి విజయవాడ వెళ్లే పాసింజర్‌కు బోగీలు పెంచాలని, కాకినాడ నుంచి షిరిడి సాయి నగర్‌కు వెళ్లే ట్రైన్‌కు ఏసీ బోగీలు తగ్గించి స్లీపర్ బోగీలు ఎక్కువ పెంచి పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని, అన్నవరం రైల్వే స్టేషన్‌లో వెళ్లే ట్రైన్లు కొన్ని హాల్ట్ చేయాలని ఏజీఎంని కోరడం జరిగింది.



ఈకార్యక్రమంలో కొండా శ్రీనివాస్ రావు (ఏడిఆర్ఎం/బిజెడ్ఏ), జి.శేఖర్ బాబు (సెక్రెటరీ/పీజీ), ఏ.సంజయ్ (డీఎంవీ/బిజెడ్ఏడికె), ఎం.వంశీ కాంత్, సి.గౌతమ్, ఎల్.శ్రీనివాస్, నస్రత్ మండ్రుప్కర్, అంజని కుమార్ సింహా, బి.శివ ప్రసాద్, కె.శ్రీనివాస్‌రావు,ఆర్.సూర్యమహేష్, బి.కళ్యాణి, ఈ.వి.సుబ్బారావు, సి.మహేష్ కుమార్,ఎ.జె.వి.వి.ఎస్. నారాయణ రావు, ఎం.వి.వి.ఎస్.ఎన్. ఆచారి, విజయవాడ డివిజనల్ రైల్వే బోర్డు కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.